06ATP27_06ATP27.qxd 23-06-2023 PM 11:44 Page 1



## విలువైన వస్తువుల అపహరణపై ప్రజలు అవగాహన కలిగివుండాలి


కూడలిలో ప్రయాణీకులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న పోలీసులు

**బత్తలపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :** ప్రయాణీకులు ప్రయాణాల సమయంలో తమ విలువైన వస్తువులు దొంగల నుండి అపహరణ కాకుండా ఏవిధంగా రక్షించుకోవాలన్న దానిపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం మండలకేంద్రంలోని నాలుగురోడ్ల కూడలిలో ఎస్ఐ శ్రీహర్ష ఆదేశాల మేరకు పోలీసులు ముద్రించిన కరపత్రాలను ఏఎస్ఐ సోమశేఖర్‌మూర్తి, కానిస్టేబుల్ రామలింగంలు బస్సుల కోసం వేచివున్న ప్రయాణీకురాళ్లకు కరపత్రాలను అందజేశారు. ప్రయాణీకుల బ్యాగుల్లో వున్న విలువైన వస్తువులు, సెల్‌ఫోన్ తదితర వస్తువులను అపరచిత వ్యక్తులు ఏమార్చి చోరీలకుపాల్పడతారని, వారిపట్లజాగ్రత్తగా వుండాలన్నారు. మహిళలు, విద్యార్థులు ఆటోలు, బస్సులలో ప్రయాణించే సమయంలో ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే డయల్100కు ఫోన్‌చేయాలన్నారు. దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే మంచిదన్నారు. ఆపద సమయాలలో డయల్ 100,108, దిశయాప్,ఎస్ఓఎస్, బత్తలపల్లిఎస్ఐ 9440796833 నెంబర్లకు ఫోన్‌చేయాలన్నారు. నేరంజరిగిన తరువాతకంటే నేరం జరగకుండానే చూసుకుంటే మంచిదని కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు.

## అకారణంగా గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవు- డిఎస్పీ శ్రీనివాసులు


కాలనీ వాసులతో గొడవలపై ఆరాతీస్తున్న డిఎస్పీ శ్రీనివాసులు

**బత్తలపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :** మండలంలో అకారణంగా ఎవరైనా గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎస్టీ కాలనీలో ఎస్ఐ శ్రీహర్షతో కలసి పర్యటించారు. కాలనీలో రెండు విడతలుగా జరిగిన ఘర్షణలపై విచారించారు. గొడవలు జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. మరోసారి ఘర్షణలకు తావులేకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఎస్ఐను ఆదేశించారు. నిందితులు ఎందరు, ఎందరిని అరెస్టు చేశారంటూ ఆరాతీశారు. పికెటింగ్ కొనసాగించాలని సూచించారు. ప్రజలు సైతం ప్రశాంత వాతావరణంలో జీవించక అనవసరమైన గొడవలకు దిగి కష్టాలు కొని తెచ్చుకోవద్దన్నారు.

## ఒంటరి మహిళలపై వివక్ష విడనాడాలి

### - ఆర్థిక అభివృద్ధి సాధించొఇనపుడే గౌరవం


సమావేశంలో మాట్లాడుతున్న మహిళా సాధికారక సెక్టార్ డైరెక్టర్ విశాల ఫెర్రర్

**బత్తలపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :** సమాజంలో భర్త చనిపోయి ఒంటరిగా వున్న మహిళలపై చిన్న చూపు వుందని, దానిని అందరూ విడనాడాలని, ఒంటరి మహిళలు ఆర్థికంగా అభివృద్ధిచెందితేనే వివక్ష రూపుమాపుతుందని ఆర్డీటి మహిళా సాధికారిక సెక్టార్ డైరెక్టర్ విశాల ఫెర్రర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్డీటి ఫీల్డ్ కార్యాలయంలో ఏటిఎల్ రుక్మాంగద అధ్యక్షతన ఒంటరి మహిళల సాధికార దినంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాల ఫెర్రర్‌తో పాటు ఆర్డీ ప్రమీలకుమారి హాజరై ఒంటరి మహిళల జీవన విధానంపై మాట్లాడారు. సమాజంలో భర్త చనిపోయిన ఒంటరి మహిళలు అంటే చిన్నచూపు వుందన్నారు. ఒంటరి మహిళలకు అన్ని శుభకార్యాలకు రానివ్వకపోవడం, బొట్లు, కాటుక, పూలు, గాజులు ధరింపజేయక పోవడం చేసేవారన్నారు. గతంలో అయితే సతీ సహగమనాల పేరుతో వారి జీవితాలను ముగించేవారని, రాజారామ్మోహన్‌రాయ్ చొరవతో సతీసహగమనం రూపు లేకుండా పోయిందన్నారు. సమాజంలో ఒంటరి మహిళలకు ఆర్థిక అభివృద్ధి ఒక్కటే సరైన మార్గమన్నారు. తన కాళ్లపై తాను నిలబడి, పిల్లలను చదవించుకుని ఉన్నత స్థానాలకు చేర్చినప్పుడే తగిన గుర్తింపు వస్తుందన్నారు. ఒంటరి మహిళలకు సమానత్వంపై ప్రభుత్వంతో పాటు ఆర్డీటి సంస్థ అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేసిందన్నారు. వీటి ద్వారా ఒంటరి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినపడే వివక్ష మాసిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఓలు వెంకటేషు, నాగరాజు, తిమ్మరాజు, శివాజి,లక్ష్మినారాయణ, ఉష, హెచ్ఓ శోభారాణి, కల్చరల్ శ్రీరాములు, ఆర్‌పి కావేరమ్మ, లీడర్లు రాధ, విజయలక్ష్మి, లక్ష్మి, కుళ్లాయప్ప, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షపై సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పిటిసి కోటి సుధ

**బత్తలపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :** మండలంలో నిర్వహించతలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంపై అదికారులు, ప్రజా ప్రతినిధులు సమీక్ష నిర్వహించారు. శుక్రవారం స్థానిక సచివాలయంలో జెడ్పిటిసి కోటి సుధ, ఎంపిడిఓ సౌజన్యకుమారాలు ప్రజా ప్రతినిదులు, వాలంటీర్లు, గృహసారదులతో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు ఏ కారణం చేతనైనా ఆగకూడదన్నారు. అర్హులందరికి పథకాల కొరకు కావాల్సిన ధృవీకరణ పత్రాలు అందజేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మొదలు పెట్టిందే జగనన్న సురక్షా కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు, గృహసారధులు ఇంటింటికి వెళ్లి పథకాల అమలు, ధృవీకరణ పత్రాలకు సంబంధించి సమస్యలు తెలుసుకుని పరిష్కారంకు కావాల్సిన పత్రాలను సేకరించి వాటిని జచివాలయాలలో పొందుపరచి టోకెన్లు అందజేయాలన్నారు. వారం తరువాత మండలస్థాయి అధికారులు సచివాలయాలలో ఒకరోజు వుండి వాటిని పరిశీలించి, జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి అక్కడికక్కడే పథకాలు అందడంలో ఉన్న సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్ఓ నాగేంద్ర, హౌసింగ్ ఏఈ రాజశేఖర్, కార్యదర్శి ఈశ్వరయ్య, సచివాలయ మండల కన్వీనర్ జయరామిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అనుమానిత కుష్టు వ్యాధిగ్రస్థులను గుర్తించండి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి క్రిష్ణయ్య

**బత్తలపల్లి, జూన్ ప్రభాత వార్త :** గ్రామాలలో అనుమానిత కుష్టు వ్యాధిగ్రస్థులను గుర్తించి వారికి సరైన మందులు అందించాలని ఆశావర్కర్లకు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ క్రిష్ణయ్య ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి జులై 16వ తేదీ వరకు నిర్వహించే జాతీయ కుష్టు వ్యాధి అవగాహనా కార్యక్రమంలో ఆశావర్కర్లు నిర్వహించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. సర్వే ఫారంను పూరించే విధానాన్ని తెలియజేశారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లినపుడు స్పర్శ లేని మచ్చలు వున్న వారిని గుర్తించి ఆసుపత్రికి తీసుకురావాలన్నారు. వారిని వైద్యులు పరీక్షించి సరైన సలహాలు అందజేస్తారన్నారు. అనంతరం వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అమలుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి గంగిరెడ్డి, సిహెచ్ఓ రాజశేఖర్, పర్యవేక్షకులు వేమారెడ్డి, గౌరమ్మ, నారమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి


సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**అగళి, జూన్ 23 ప్రభాతవార్త :** తెలుగుదేశం నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టే భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్ర ఈ నెల 27వ తేది మడకశిర నియోజకవర్గంలో బస్సు యాత్ర నిర్వహిస్తారు. గుడిబండలో బస్సు యాత్రతోపాటు బహిరంగ సభ ఉంటుందని దీనిని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, కోడిప్లి సర్పంచు నరసింహమూర్తి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, ఆర్‌జి.హళ్లి ఎంపిటిసి చంద్రప్ప, శివకుమార్, నాయకులు బ్యాడిగెర రాజు, జయరామ్, రంగనాథ్, మల్లేష్, కోడిపల్లి సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, రాజన్న, రఘు, రంగ, గురునాథ్, షౌకతలి, రమేష్‌లు తెలిపారు. అగళి, పుష్పాంజలి థియేటర్‌లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంపై సమావేశం జరిగింది. బస్సు యాత్రకు జోనల్ ఇన్‌చార్జ్ అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ బిటి నాయుడు, మాజీ మంత్రులు, పరిటాల సునీత, కాలువ శ్రీనివాస్, పల్లె రఘునాథరెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమలతిప్పేస్వామి, పరిటాలశ్రీరామ్, ఆయానియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గుండులమ తిప్పేస్వామి ఆదేశాల మేరకు నిర్వహించామని తెలిపారు. 27న జరిగే సభను, యాత్రను విజయవంతం చేయాలన్నారు.

## బస్సు నడుపుతున్నారు

వార్త ప్రభావం

**అగళి, జూన్ 23 ప్రభాతవార్త :** అగళి-మడకశిర-హిందూపురంకు బస్సులు లేవే అన్న శీర్షికన వార్తలో ప్రచురితమైన కథనానికి సత్యసాయి జిల్లా రవాణాశాఖ ఉన్నతాధికారులు ఆర్ఎం, డిఎం స్పందించి ఉదయం 9 గంటలకు మడకశిర నుంచి అగళికి బస్సు నడుపుతున్నారని, ఇది ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని వార్తకు స్పందించి బస్సు వేసినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సాయంత్రం 5-5:30 మధ్య ఒక బస్సును అగళి నుంచి మడకశిర, హిందూపురంకు నడపాలని విన్నవించుకున్నారు.

## తహశీల్దారును సన్మానించిన నాయకులు


సన్మానిస్తున్న దృశ్యం

**అగళి, జూన్ 23 ప్రభాతవార్త :** నూతనంగా అగళి తహశీల్దారుగా పదవీ బాధ్యతలు చేపట్టిన జమానుల్లాఖాన్‌ను మండల తెలుగు దేశం పార్టీ నాయకులు కలిసి దుశ్శాలువాతో, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్బంగా తహశీల్దారు మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అగళి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తహశీల్దారును సన్మానించారు.

## సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - హోంమంత్రి డా.జి.పరమేశ్వర్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హోం మంత్రి

**పావగడ, జూన్ 23 ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర హోంశాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ తెలిపారు. శుక్రవారం మొదటిసారిగా పావగడ అధికారులతో కెడిపి సమావేశాన్ని ఏర్పాటు చేసి తాలూకాలోని అభివృద్ధి పనులను, సమస్యల గురించి అధికారులతో చర్చించారు. అనంతరం పిడబ్ల్యూడి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడా రు. గత నాలుగు సంవత్సరాలలోని అభివృద్ధిని పరిశీలిస్తే ఎంతో వెనుకబడి ఉందని అప్పటి బిజెపి ప్రభుత్వం సరిగా నిధులను విడుదల చేయకపోవడం, అధికారులతో సమన్వయలోపమే కారణమని విమర్శించారు. ఆహార శాఖలో నియమాలను విడిచి బిపిఎల్‌కార్డులను పంపిణీ చేసినట్లు తెలుస్తోందన్నారు. అటవీ శాఖ అధికారులు లక్షల లక్షలు చెట్లను పెంచినట్లు లెక్కలు చూపిస్తున్నారని ఎక్కడ కూడా దట్టమైన అడవి కనబడలేదని అన్ని తప్పుడు లెక్కలు చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలోప్రజలకు ఇచ్చిన ఐదు గ్యారంటీలను అమలుచేసి తీరుతామన్నారు. వీటన్నింటికీ 59వేల కోట్ల రూపాయలు అవసరమని నిధులు కూడా సమకూరుస్తామన్నారు. అనంతరం తిరుమణి సోలార్ పార్కును పరిశీలించారు. హోంశాఖ మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్, మాజీ మంత్రి వెంకటరమణప్ప, జిల్లా తాలూకా స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్‌రెడ్డి, ఎగువ పల్లి నాని, కౌన్సిలర్లు రాజేష్, రవి, ఇమ్రాన్, వేలు రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్‌ముఖర్జీ వర్ధంతి వేడుకలు


శ్యాంప్రసాద్‌ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బిజేపి నాయకులు

**మడకశిర జూన్ 23 ప్రభాత వార్త;** భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్‌ముఖర్జీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పెనుకొండ రోడ్డులోని సుకన్య ఆసుపత్రిలో బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బిజేపి నాయకులు శ్యాంప్రసాద్‌ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ దేశం ఒక్కటే ఈ దేశానికి జెండా కూడా ఒక్కటే ఉండాలని, ప్రాంతాలు వేరైనా చట్టాలు రాజ్యాంగం ఒక్కటే ఉండాలని, ఈదేశంలో కాశ్మీర్ వెళ్లాలంటే వీసా కావాలా, హక్కులు ఒక వర్గానికి ప్రాంతానికి పరిమితం చేస్తారా, ఈవిధానం తప్పు అని ఎదిరించి కాశ్మీర్ వెళ్లి తన ప్రాణాలను బలిదానం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈరోజు దేశ ఐక్యత కోసం ఆయన బలిదానం ఇచ్చిన రోజని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్.గుప్తా, నాగరాజు, మండల ప్రధాన కార్యదరిశ సుబ్బరాయుడు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు మఠం లక్ష్మీనారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయాలి

### - హోం మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్


పావగడ కెడిపి సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర హం శాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్

**పావగడ, జూన్ 23 ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను సంబంధిత అధికారులు సక్రమంగా అమలు చేయాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి తుమకూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డా.జి.పరమేశ్వర్ అధికారులకు సూచించారు. శుక్రవారం పావగడలో అధికారులతో ఏర్పాటు చేసిన కెడిపి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తాలూకాలోని తాగునీరు, ముంగారు పంటలు, తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. అధికారులు ప్రజలకు సహకరించి ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందేలాచూడాలన్నారు. ప్రజా సమస్యలపై అధికారులు సక్రమంగా స్పందించాలని, నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వ్యవసాయం చెట్ల పెంపకం రైతులకు 2వేల మంది రైతులకు డ్రిప్ పరికరాలను పంపిణీ చేయాలన్నారు. తాలూకాలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. జలజీవన్ యోజనలో ప్లాస్టిక్ పైపులను వేయకుండా జీఏ పైపులను వేయాలని సూచించారు. రసాయనిక ఎ రువుల కేంద్రాలలో ధరల పట్టిని రైతులకు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులక సూచించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్, తహశీల్దారు సుజాతమ్మ, ఈవో శివరాజయ్య, జిల్లా తాలూకా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రను విజయవంతం చేయండి


టీడీపీ కార్యకర్తల సమావేశ దృశ్యం

**అమరాపురం, జూన్ 23,ప్రభాతవార్త:** మడకశిర నియోజకవర్గంలో ఈ నెల 27వ తేది మంగళవారం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భవిష్యత్తుకు గ్యారెంటి చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గణేష్,జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ కన్వీనర్ శివరుద్రప్ప,జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కృష్ణమూర్తి,మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామ్,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్,రాష్ట్ర బీసీ సాదికారిక సభ్యుదు దాసరి రవి,టిఎన్ఎస్ ప్రధాన కార్యదర్శి రవికుమార్,ఐటీడీపీ మండల కన్వీనర్ లింగేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలో నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో రాయలశీమ జిల్లాలలోని ముఖ్య నాయకుల చైతన్య రథ యాత్ర మంగళవారం మడకశిర నియోజకవర్గంలో ప్రవేశించి గుడిబండ మండల కేంద్రం నందు భారి భహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు,ఈ కార్యక్రమాన్ని మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు టీడీపీ అనుభంద సంస్థల నాయకులు పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.రాష్ఠంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని దించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు దాదాఫీర్,హనుమంతరాయ,చంద్రప్ప,రవి,కృష్ణమూర్తి,మాజీ ఎంపిటిసిలు శివకుమార్, గౌడరంగప్ప, నాగరాజు, కుమారస్వామి, శ్రీనివాస్,తిప్పజ్జ,పరమేష్,ఉప్పార్లపల్లి శివకుమార్,యంజారప్ప,మాజీ డిలర్ శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు నాగరాజు,నగేష్,బంగారుపాళ్యం తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విశేషఘటక యోజన కింద లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా విధులు నిర్వర్థించండి

### - ప్రగతి పరిశీలన సభలో ఏడీసీ మహ్మాద్‌జుబేర


ఎస్టీవర్గాల సంక్షేమ యోజనల ప్రగతి పరిశీలన సభలో ప్రసంగిస్తున్న ఏడీసీ మహ్మాద్‌జుబేర

**బళ్లారి, జూన్23, ప్రభాతవార్త ;** కర్ణాటక సిఫారసుజాతుల ఉపయోజన, గిరిజన ఉపయోజన నోటిఫికేషన్ ప్రకారం వివిధశాఖల్లో ఆచరణలో ఉన్న కార్యక్రమాల ప్రగతి పరిశీలన సభ అదనపు జిల్లాధికారి మహ్మాద్‌జుబేర అధ్యక్షతన శుక్రవారం జరిగింది. జిల్లాధికారి కార్యాలయంలో జరిగిన సభలో వివిధ శాఖల ఆచరణ అధికారులతో 2023-24 సంవత్సరపు ఎస్‌సీఎస్‌పీ, టీఎస్‌పీ నిధుల విడుదల, వినియోగంకు సంబంధించి శాఖల వారీగా ఏడీసీ పరిశీలన జరిపారు. ఈ సందర్బంగా మాట్లాడిన ఆయన ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎస్‌సీఎస్‌పీ, టీఎస్‌పీ భౌతిక, ఆర్థిక లక్ష్యసాధనకు హెచ్చు ప్రాధాన్యం ఇవ్వాలని, యాక్షన్ ప్లాన్‌కు ఆమోదం లభించిన వెంటనే ఆయాశాఖల యోజనలకు నిధులు విడుదల చేయడంలో ఆలస్యం చేయకుండా యోజనలు సక్రమంగా ఆచరణలోకి తీసుకొచ్చేందుకు ముందుకురావాలని అధికారులకు సూచించారు. యోజన నివేదికను రూపొందించి స్థానిక ఎమ్మెల్యే, అధికారులతో చర్చించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఎన్‌సీఎస్‌పీ, టీయస్పీ నిధులు ఎస్సీ, ఎస్టీవర్గాల జాబితాలో ఉన్న జాతులు, ఉపకులాల లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చూడాలని చెప్పారు. ఇదే సందర్భంలో సకాల దరఖాస్తుల అంశంపై పరిశీలన జరిపారు. సకాల సేవల నియమ, నిబంధనలను సక్రమంగా అమలయ్యేలా చూడాలని ప్రజలకు నిర్ణీత కాలవ్యవధిలో ఖాతరిసేవలు అందించే నేపథ్యంలో ఈ యోజన సక్రమంగా అమలులోకి తీసుకొచ్చేందుకు కూడా అధికారులు హెచ్చు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు తెలిపారు. సకాల అర్జీల పరిష్కరణకు అధికారులు, సిబ్బంది అనవసర జాప్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంలో సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సతీష్, ఎస్టీ వర్గాల సంక్షేమశాఖ జిల్లాధికారి సకీనతో పాటు జిల్లాలోని వివిధ నగరసభలు, పురసభల మున్సిపాలిటీల అధికారులు, పట్టణ పంచాయతీల అధికారులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించండి


వినతి పత్రం అందిస్తున్న బిజేపి నాయకులు

**ధర్మవరం, జూన్ 23, ప్రభాతవార్త:** పట్టణం నందు కొత్త హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని బిజేపి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆర్డిఓ తిప్పేనాయక్‌ను కలిసి బిజేపి నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణ జనాభా లక్షయాభై వేలకు పైగా ఉన్నది. ధర్మవరం పట్టణ జనాభలో దాదాపు తోంబై శాతం హిందూ జనాభ ఉన్నది. ధర్మవరంలో రోజుకు సగటున ఇద్దరు, ముగ్గురు మరణిస్తున్నారు. ఇప్పుడు ఉన్నటు వంటి స్మశాన వాటిక చాలా పూర్వం నుంచి ఉండడం వలన సరిపోవడం లేదు. ఒకటే గుంతలో ఇద్దరీని, ముగ్గురిని పుడ్చే పరిస్థితి ఏర్పడింది. అందువల్ల పట్టణ శివారులో నాలుగు వైపులా నాలుగు చోట్ల స్మశాన వాటికలు ఎర్పాటు చేయాలని కొరారు. అదేవిధంగా ఇప్పుడు ఉన్నటువంటి స్మశాన వాటికలో మురుగు నీరు చేరుకొని చెత్త చెదారంతో పేరుకుపోయింది. తక్షణమే వాటిని శుభ్ర పరచాలని బిజేపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాకె ఓబిలేసు, జిల్లా ఉపాధ్యక్షులు జిం కా చంద్రశేఖర్, అసెంబ్లి కన్వీనర్ గోపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు డిష్ రాజు, ప్రధాన కార్యదర్శి రాప్తాడు రాము, సోషియల్ మీడియా కన్వీనర్ కార్తీక్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు నారాయణస్వామి, నక్కల వెంకటేసు, నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు

## నేడు తాగునీటి సరఫరా బంద్

**ధర్మవరం, జూన్ 23, ప్రభాతవార్త:** పట్టణంలో శనివారం తాగునీరు సరఫరా బంద్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఒ ప్రకటనలో తెలిపారు. ఎలక్రీషన్ ప్లాంటో వాటర్ వర్క్స్ నందు ఉన్న క్లారి ఫ్లోక్యులేటర్ని శుభ్రం చేయాల్సి ఉన్నందున ఉదయం 8 నుండి సాయంత్రం 6 వరకు నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. రేపు రావాల్సిన నీరు ఒకరోజు ఆలస్యంగా నీరు సరఫరా చేస్తామని పట్టణ ప్రజలకు తెలిపారు.

## జగనన్న సురక్ష పథకంపై శిక్షణ కార్యక్రమం


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

**అమరాపురం, జూన్ 23, ప్రభాతవార్త:** మండలంలో ఆలదప ల్లి, వి.అగ్రహారం సచి వాలయాల్లో జగనన్న సురక్ష పథకంపై శిక్షణ కార్యక్రమాన్ని స్వారక్క నరసింహమూర్తి, ఎంపీపీ ఈరన్నల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు మండల సచివాలయ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, గృహ సారధులు, ప ంచాయతీ కన్వీనర్లు, ఎంపిటిసి కెంచప్ప, సర్పంచ్ ఈరన్న, పంచాయతీ కన్వీనర్ భరత్ రాజ్, బసవనపల్లి సర్పంచ్ నరసింహ మూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సమస్యలను సరిష్కరించాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు వాలంటీర్లు, విదిగా తమకు కేటాయించిన ఇండ్లలో ప్రజలకు కావలసిన వివిధ సర్టిఫికెట్ల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎంపీపీ, జడ్పిటిసి కోరారు. ఈ కార్యక్రమం నందు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉండీ లబ్ది అందకుండా మిగిలిపోకూడదన్నదే ప్రభుత్వ సంకల్పం

### -'జగనన్న సురక్ష' ప్రారంభోత్సవంలో ప్రత్యేకాధికారి ఖుష్బు కొఠారి


వీక్షిస్తున్న మండల ప్రత్యేక అధికారి, బీసీ సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బు కొఠారి ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు

**ఉరవకొండ, జూన్ 23 ప్రభాతవార్త :** అర్హత ఉండీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ది అందకుండా మిగిలిపోకూడదన్న సంకల్పంతోనే రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల ప్రత్యేకాధికారి, బీసీ సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బు కొఠారి అన్నారు. తాడేపల్లిలోని సీయం క్యాంప్ కార్యాల యంలో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజలు, అధికారులనుద్దేశించి చేసిన ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం, మండల స్థాయిలో కార్యక్రమం ప్రారంభోత్సవం శుక్రవా రం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరుగగా ఆమెతోపాటు ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఎంపీడీఓ పి.చంద్రమౌళి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు ఏవైనా ఉంటే తెలుసుకొని పరిష్కారం చూపే దిశగా చేస్తున్న వినూత్న కార్యక్రమమే జగనన్న సురక్ష అని అన్నారు. జనన, మరణ, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, సీసీఆర్‌సీ కార్డులు, రేషన్ కార్డు డివిజన్, హౌస్ హోల్డ్ డివిజన్ లాంటి 11 రకాల సర్వీసులను ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా అందేలా చేయడమే కార్యక్రమం లక్ష్యం అన్నారు. 24వ తేదీ నుండి వాలంటీర్లు, సచివాలయాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులతో కూడిన బృందాలు ఇంటింటికీ వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, ఎంఈఓ ఈశ్వరప్ప, ఎంఈఓ-2 రమాదేవి, వైకేపీ ఏపీఎం శివయ్య, ఉపాధి హామీ ఏపీఓ విమల తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమ్యూనికేషన్స్ ఎస్ఐగా పాటిల్ రాజశేఖర్

### -పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు చేపడుతున్న ఎస్ఐ పాటిల్ రాజశేఖర్

**ఉరవకొండ, జూన్ 23 ప్రభాతవార్త :** పోలీస్ కమ్యూనికేషన్స్ ఎస్ఐగా ఉరవకొండకు చెందిన పాటిల్ రాజశేఖర్ బాధ్యతలు చేపట్టారు. 1991 బ్యాచ్‌కు చెందిన ఏఎస్ఐ విధులు నిర్వహిస్తున్న ఆయనకు ఎస్ఐగా పదోన్నతి లభించింది. ఈక్రమంలోనే జిల్లా కేంద్రంలోని పోలీస్ కమ్యూనికేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన కమ్యూనికేషన్స్ ఇన్‌స్పెక్టర్ ఎన్.ఖాదర్‌బీను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు చేపట్టారు. పాటిల్ రాజశేఖర్ మంచి గాయకుడే కాకుండా కళాపిపాసి కావడం విశేషంగా చెప్పాలి. పోలీస్ కమ్యూనికేషన్స్‌లో పనిచేస్తూనే ఆయన ప్రాచీన, కనుమరుగవుతున్న భారతీయ సాంప్రదాయ నృత్యాలు, జానపద కళలకు జీవం పోయడానికి తనవంతు కృషి చేయాలన్న ఉద్దేశంతో "అమ్మ తొలిదైవం" అనే సంస్థను 2010లో స్థాపించి ఎందరినో కళాకారులుగా తీర్చిదిద్దుతున్నారు. ఆయన శిష్యరికంలో రాటుదేలిన ఎందరో చిన్నారులు నేడు భరతనాట్యం, కూచిపూడి, జానపద నృత్యాల స్టేజీ ప్రదర్శనలు ఇస్తూ రాష్ట్రస్థాయిలో సైతం రాణిస్తుండటం విశేషంగా చెప్పాలి.

